
# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా హేమసముద్రం
- మత్స్యకారులందరికీ ఐడీకార్డులు ఇస్తాం
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మంత్రి సమక్షంలో 50 మంది బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన వాకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 17 : నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీడీగుట్ట ఖలీల్‌చౌక్‌లో మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు లక్ష్మీనారాయణ, డా.చెన్నయ్య, రిటైర్డ్ కండక్టర్ రవికుమార్, లక్ష్మి, యశ్వంత్, పద్మ, నర్సింహులు, అనితతోపాటు 50మందికిపైగా బీజేపీ నాయకులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. అనంతరం 24వ వార్డులోని రామయ్యబౌలి అల్మాస్ ఫంక్షన్ హాల్ సమీపంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్లు మునీర్, కిశోర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, పరమేశ్, శ్రీనివాసులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరికలు..**

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 17 : హన్వాడ మండలంలోని పెద్దచెరువు హేమసముద్రాన్ని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చి సస్యశ్యామలం చేస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు వెంకట్రాములు, కార్యదర్శి పి.వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య తదితరులు మంగళవారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశామలం చేయడమే కాకుండా.. అన్ని చెరువులను నింపుతామన్నారు. మత్స్యకారులందరికీ ఐడీ కార్డులు అందించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అండగా ఉంటామన్నారు. ఇప్పటికే సాధ్యమైనంత మేర సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజుల్లో ఊహించని విధంగా ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

**కేసీఆర్ బీమా ప్రతి ఇంటికీ ధీమా..**

జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1వ వార్డుకు చెందిన బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాటకం నాగరాజు యాదవ్, శైలజ యాదవ్‌తోపాటు 100మందికిపైగా నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ అభయం ఇచ్చేలా రూ.5లక్షల బీమా కల్పిస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం వల్ల ఎంతో మంది పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైతు బంధు సాయాన్ని రూ.16వేలకు పెంచారని, అర్హులైన మహిళలకు రూ.3వేల భృతి, రూ.15లక్షలతో కేసీఆర్ ఆరోగ్య రక్ష ఇలా అనేక రకాల హామీలకు ప్రజలు జైకొడుతున్నారని తెలిపారు. సన్న బియ్యం, రూ.400కే ఎల్పీజీ సిలిండర్ అందిస్తామన్నారు. సీఎం కేసీఆర్‌కు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజన్న, మాజీ అధ్యక్షుడు యాదయ్య, బాల్‌రెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సర్కారు కావాలా.. స్కాంల సర్కారు కావాలా?

- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- మాదాసి కురుమలతో ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణ పేట, అక్టోబర్ 17 : అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిపిన బీఆర్‌ఎస్ సర్కారు కావాలా..? స్కాంలతో, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసే కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం నారాయణపేట మున్సిపాలిటీలోని 19వ వార్డులో మాదాసి కురుమ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నారాయణపేట జిల్లా ఏర్పాటుతో పట్టణ రూపురేఖలు మారిపోయాయన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదాసి కురుమల ఆర్థికాభివృద్ధికి సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేసినట్లు తెలిపారు. పట్టణంలో రోడ్లు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, జిల్లాకు మెడికల్, పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలు బీఆర్‌ఎస్ హయాంలోనే తీసుకొచ్చామన్నారు. అభివృద్ధి కావాలంటే మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్ సరిత, నాయకులు కన్న జగదీశ్, ప్రతాప్‌రెడ్డి, విజయ్‌సాగర్, శ్రీపాద్, సంపత్ ధరక్, ఫేరోజ్, సర్ఫరాజ్, ఆజాద్, సంతోష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు ఖాయం

- కారోనా సమయంలో రేవంత్‌రెడ్డి ఎక్కడున్నారు?
- ప్రజల పక్షాన నిలబడేవారిని ఆదరించాలి
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



మల్‌రెడ్డిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, అక్టోబర్ 17 : కాంగ్రెస్‌కు 60ఏండ్లు అధికారమిస్తే పాలమూరును కరువు జిల్లాగా మార్చిందని, సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలోనే ఊహించని అభివృద్ధి చేసి చూపించారని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాయిపల్లి, మల్‌రెడ్డిపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో ఆయన మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని, అలాంటి వారికి ఓటు వేస్తే మిమ్మల్నే తాకట్టు పెడతారని, ఆలోచించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దని, కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే మాయమాటలతో అమలుకు సాధ్యం కానీ హామీలిస్తున్నారన్నారు. మల్‌రెడ్డిపల్లిలో రోడ్ల నిర్మాణం చేసింది బీఆర్‌ఎస్ పార్టీనే అన్నారు. కరోనా సమయంలో రేంవత్‌రెడ్డి హైదరాబాద్‌లో ఉండి ఇంటికి పరిమితం కాగా, నిత్యం కొడంగల్ ప్రజలకు అందుబాటులో ఉండి తాను సేవలందించానని గుర్తుచేశారు. మల్‌రెడ్డిపల్లి కౌన్సిలర్ లక్ష్మమ్మ, గ్రామ యువనాయకుడు నరేశ్ మృతిచెందడం పార్టీకి తీరనిలోటన్నారు. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో సోమశేఖర్ అనే కార్యకర్త ఐదెకరాల భూమి అమ్మి రేంవంత్‌రెడ్డిని ఎంపీగా గెలిసిస్తే, రూ.50కోట్లు ఇస్తేనే ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని నమ్ముకున్న కార్యకర్తను మోసం చేసేవాడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఐదేండ్లలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశానని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, పీఏసీఎస్ చైర్మన్ వేణుగోపాల్, జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సాయిలు, కోస్గి మున్సిపాలిటీ అధ్యక్షుడు మ్యాకల రాజేశ్, కౌన్సిలర్లు బాలేష్, శ్రీనివాస్, బందెప్ప, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌నర్సింహులు, బాలరాజు, చైతన్య, వెంకట్రాములు, రాములు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే 'ఆల'కే మా మద్దతు

- చౌలతండావాసుల తీర్మానం, ప్రతిజ్ఞ
- ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానపత్రం చూపిస్తున్న చౌలతండావాసులు


భూత్పూర్, అక్టోబర్ 17 : దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే మేమంతా ఓటు వేస్తామని మండలంలోని చౌలతండావాసులు మంగళవారం తీర్మానం చేసుకొని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ సమక్షంలో స్వచ్ఛందంగా ప్రతిజ్ఞ చేసి, తీర్మానపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనూనాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు రాజ్యాధికారం దక్కేలా చేశారన్నారు. కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించుకునేందుకు రూ.20లక్షల నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.33లక్షల 66వేలు మంజూరు చేయగా, పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. అంతేకాకుండా నాగర్‌కర్నూల్ రోడ్డు నుంచి చౌలతాండా మీదుగా కరివెన వరకు రూ.2కోట్ల 20లక్షలతో బీటీ రోడ్డు మంజూరైందని, గ్రామంలో శ్మశానవాటిక నిర్మాణానికి రూ.12లక్షలు, సెగ్రిగేషన్ షెడ్డు నిర్మాణానికి రూ.2లక్షల 26వేలు మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ఇస్తూనే తండాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి కోసం తపించే ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మా తండా నుంచి వందశాతం మద్దతుగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహ్మాగౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్, గోప్లాపూర్ సత్యనారాయణ, దేవుజా నాయక్, గోపాల్‌నాయక్, నానూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరిక..**

అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని అమిస్తాపూర్‌కు చెందిన 7వవార్డులోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పెద్ద తిరుపతి, పాండురంగ, ప్రభాకర్, నారాయణ, రఘు, నరేందర్, ఆంజనేయులు, బత్తుల బుచ్చన్న, నరేశ్, జయమ్మ, వెంకటమ్మలతోపాటు 50మంది ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ సాయిలు, కౌన్సిలర్లు రామకృష్ణ, బాలకోటి, కో ఆప్షన్ అజీజ్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు బాలస్వామి, నాయకులు సురేశ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలి..**

కొత్తకోట, అక్టోబర్ 17 : మ్యానిఫెస్టోలోని అంశాలను గడప గడపకూ వివరించే బాధ్యత కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని రామకృష్ణ గార్డెన్‌లో మండలంతోపాటు పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హామీలు ఇవ్వకుండానే సీఎం కేసీఆర్ గతంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారన్నారు. పింఛన్ పెంపు, రూ.5లక్షల బీమా, సౌభాగ్య పథకంతో రూ.3వేలు, రూ.400లకే గ్యాస్ సిలిండర్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ముచ్చటగా మూడోసారి విజయం సాధించడం ఖాయమన్నారు. సమావేశంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్మన్ జయమ్మ, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్న కేశవరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వంశీదర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీను, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, కౌన్సిలర్లు పద్మా అయ్యన్న, సంధ్యా రవీందర్ రెడ్డి, కొండారెడ్డి, రాములుయాదవ్, తిరుపతయ్య, రామ్మోహన్‌రెడ్డి, ఖాజామైనొద్దీన్, బాబురెడ్డి, బాలకృష్ణ, ప్రసన్నలక్ష్మి, వాసుదేవారెడ్డి, వికాస్ పాల్గొన్నారు.



అమిస్తాపూర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు